తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
బుధవారం
20 మే 2026
పేజీలు : 8
Follow :

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

- హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జర్నలిస్టులకు తీరని అన్యాయం
- రాష్ట్ర క్యాబినెట్ లో ఇళ్లస్థలాలపై వెంటనే ఆమోదం తెలపాలి
- టియుడబ్ల్యూజే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన

**ఖమ్మం మే 19, (జనంసాక్షి) :**
జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ...
జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మంజుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి, నాయకులు మురళి, నరేష్, నల్లమోతు శ్రీను, ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ, హుస్సేన్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, ఎన్ రమేష్,




మిగతా 3లో



## దేవరకొండలో కరెంట్ కోతలు

- రోజుకు 10-15సార్లు పవర్ కట్
- ఎప్పుడు వస్తుందో.. పోతుందో..
- కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరిగిన కరెంట్ కోతలా..?
- లేక విధ్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కరెంట్ కోతలా..?

**దేవరకొండ, మే 19(జనంసాక్షి )**
దేవరకొండ పట్టణంలో అనధికార విద్యుత్ కోతలు అధికమయ్యాయి. రోజురోజుకూ ఈ సమస్య తీవ్రమవుతోంది. అసలే వేసవి కాలం.. ఆపై మండే ఎండలు.. తరచూ కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా చేయగా.. ప్రస్తుతం గృహ వినియోగానికి సంబంధించి పట్టణంలోనే దాదాపు రోజుకు 10-15సార్లు పవర్ కట్స్ జరుగుతున్నాయి. దీంతో కరెంట్ ఎప్పుడొస్తదా అని ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇలా పట్టణంలో చాలా ప్రాంతాలలో రోజులో అనేక మార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తుండటంతో ఇవి కాంగ్రెస్ పార్టీ కోతలా లేక విధ్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కరెంట్ కోతలా వినియోగదారులకు ఎటు అర్థం కాని పరిస్థితులు ఉన్నాయి. అనధికార కోతలు విధిస్తూనే 24 గంటలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు, తీసుకుని గతంలో మాదిరి నిరంతరం కరెంటు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇక రాజీ లేదు

### ప్రభుత్వానికి టిడబ్ల్యూజేఎఫ్ తుది హెచ్చరిక

**ఖమ్మం కార్పొరేషన్, మే 19(జనంసాక్షి)**
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ జ్వాలలు రగులుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్-హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం దక్కే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.
జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాన్ని ముందుగానే అప్రమత్తం చేసిన సంఘటన తమ ఫెడరేషన్ ఆధ్వర్యంలోనే జరిగిందని వారు పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే ఇక ఉద్యమం తప్పదన్నారు. త్వరలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు అల్టిమేటం జారీ చేసి, స్పష్టమైన కార్యాచరణ కోరనున్నట్లు తెలిపారు. కలం పట్టిన చేతులు ఇక ఉద్యమ జెండా ఎత్తుకుంటాయి అంటూ నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే పెన్‌డౌన్, భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు, మండల కేంద్రాల నుంచి హైదరాబాద్ వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను తమ ఫెడరేషన్ ఎట్టి పరిస్థితుల్లో సహించదన్నారు.ఇప్పటి వరకు గాంధేయ మార్గంలో వినతిపత్రాలు, శాంతియుత నిరసనలు చేపట్టామని, కానీ ప్రభుత్వ వైఖరిలో మార్పు కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టు హక్కు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల కల నెరవేరే దాకా ఉద్యమం ఆగదు అని వారు తేల్చిచెప్పారు.

## మొక్కజొన్న కొనుగోళ్లు ముమ్మరం

- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు!
- గోదాముల్లో భద్రపరిచిన మొక్కజొన్న బస్తాలు

**టేకులపల్లి, మే 19(జనంసాక్షి):**
ఇల్లందు,టేకులపల్లి సొసైటీల ద్వారా సేకరించిన మొక్కజొన్న బస్తాలను అధిక మొత్తంలో మొక్కజొన్న మార్కెట్ కమిటీ, ఇల్లందు, జిన్నింగ్ మిల్లు, కారేపల్లికి గోదాములలో భద్రపరచడానికి సోమవారం రాత్రి వరకు ఇల్లందు మార్కెట్ కమిటీలో 45 మంది హమాలీలు 75 ట్రిప్పుల ద్వారా 7500 మొక్కజొన్న బస్తాలను లోడ్ చేయగా, సుమారు 40 మంది హమాలీలు అట్టి మొక్కజొన్నల బస్తాలను దింపి వాటిని గోదాములో భద్రపరిచారు. అలాగే టేకులపల్లి మండల కేంద్రం నుండి 4 లారీలు, 34 ట్రాక్టర్ల ద్వారా కారేపల్లి జిన్నింగ్ మిల్లుకు 6664 మొక్కజొన్న ల బస్తాలను తరలించి అక్కడ భద్రపరచడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వారి సహకారంతో, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈ రోజు నుండి ఇంకా ఎక్కువ బస్తాలను కొనుగోలుచేసి గోదాములకు తరలించ డం జరుగుతుందని తెలిపారు.కొనుగోలు విషయం లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా కొనుగోలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట మే 19 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన 323 మంది లబ్దిదారుల చెక్కులను స్వయంగా బీర్ల అయిలయ్య గారే పంపిణీ చేశారు. బొమ్మల రామారం మండలం కు చెందిన 37 మంది లబ్ధిదారులు,తుర్కపల్లి మండలంకు చెందిన 42 మంది లబ్ధిదారులు, యాదగిరిగుట్ట మండలం , పట్టణం కు చెందిన 61 మంది లబ్ధిదారులు ఆలేరు మండలంకు చెందిన 22 మంది లబ్ధిదారులు, మూట కొండూరు మండలంకు చెందిన 28 మంది లబ్ధిదారులు, ఆత్మకూరు మండలంకు చెందిన 39 మంది లబ్ధిదారులు, రాజపేట మండలంకు చెందిన 31 మంది లబ్ధిదారులు,గుండాల మండలంకు చెందిన 29 మంది లబ్ధిదారులు, మిగతావి 35 మొత్తం 323 మంది లబ్ధిదారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు కొత్త అర్థం తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా ప్రజలకు అందిస్తోందన్నారు. మధ్యవర్తులు, పైరవీలు, కమిషన్లకు తావులేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం నేరుగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. పెన్షన్, రేషన్ కార్డు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగినా, కిరాయిల పేరుతో ఇబ్బంది పెట్టినా వెంటనే అధికారులకు లేదా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని బీర్ల అయిలయ్య తెలిపారు.



## ట్రాక్టర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- ఏఐటీయూసీ అనుబంధ ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ కమిటీ ఎన్నిక**

**సంస్థాన్ నారాయణపురం. మే 19. ( జనంసాక్షి):**
ట్రాక్టర్ డ్రైవర్ల హక్కుల పరిరక్షణ కార్మిక సంక్షేమం కోసం పోరాటం చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు చిలువేరు అంజయ్య, దుబ్బాక సంజీవ లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు ట్రాక్టర్ డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రమాద బీమా, కనీస వేతనం, డ్రైవర్లకు గుర్తింపు కార్డులు , సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు వెన్నెముకలా పని చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లను కార్మికులుగా గుర్తించి అన్ని హక్కులు కల్పించాలని కోరారు. అనంతరం యూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పర మోని యాదగిరి,ఉపాధ్యక్షుడిగా చిలువేరు నరసింహ, కార్యదర్శిగా బోయిన వెంకటేష్,గౌరవ అధ్యక్షుడిగా నేనావదీప్లా, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, దేవరాజు, లింగస్వామి, శివ, పావని ,సంతోష్, సీత, సతీష్, లను ఎన్నుకున్నారు.



## అవగాహనతో కుష్టు వ్యాధి నివారణ

**వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి**

**తుంగతుర్తి మే 18 (జనంసాక్షి)**
అవగాహన పెంచుకోవడం ద్వారా కుష్టు వ్యాధిని కొంతవరకు నివారించవచ్చని రావుల పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు, మంగళవారం మండల పరిధిలోని సూర్య తండా, జీకే తండా లో కుష్ఠ వ్యాధి పై ఇంటింటి సర్వే నిర్వహించారు, మేరకు గ్రామంలో 184 గృహాల్లో 742 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు దీనిలో భాగంగా ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి కుష్ఠ వ్యాధి లక్షణాలపై పరిశీలన చేపట్టడంతో పాటు ప్రజలకు వ్యాధి లక్షణాలు, ప్రారంభ దశలో గుర్తింపు, చికిత్స మరియు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే అనుమానిత లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు, తదుపరి చికిత్స కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు, రెండు రోజులు సర్వే కార్యక్రమంలో మొత్తం 184 గృహాలను సందర్శించి, 742 మంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు , కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, వ్యాధి పట్ల అపోహలు లేకుండా లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి సర్వేలు వ్యాధి నిర్మూలనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి డిపిఎమ్ఓ లు సురేష్ కుమార్, సురేష్ బాబు, అనిల్ కుమార్, కృష్ణయ్య, పి హెచ్ ఎన్ మాణిక్య, ఏఎన్ఎం భారతి, శైలజ, ఆరోగ్య సహాయకులు యాదగిరి, నరసింహ చారి, ఆశా కార్యకర్తలు జె. విమల కె. సరిథ జి. కమల తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో కోర్టు భవన నిర్మాణానికి నిధుల మంజూరు పట్ల హర్షం

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, అన్నేపర్తి జ్ఞాన సుందర్**

**తుంగతుర్తి మే 19 (జనం సాక్షి)**
మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 29కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ గతంలో నిధులు మంజూరు చేసి నిలిచిపోవడంతో మళ్లీ రీటెండర్ చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. కోర్టుకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసే విధంగా చూస్తామన్నారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కారింగుల వెంకటేశ్వర్లు, జిల్లా కుమారస్వామి, మల్లెపాక రవికుమార్, భాషబోయిన వేణురాజు, పూల్ సింగ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సింగ్ రాజ్ జన్మదిన వేడుకలు



**యాదగిరిగుట్ట మే 19 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి గౌళికార్ నర్సింగ్ రాజ్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక సింహద్వారం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నేత వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదానం, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థిని పడిగెల నిహారికకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మాధవ సేవే మానవ సేవ అని, నర్సింగ్ రాజ్ ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గౌళికార్ అరుణ రాజేష్, మాజీ వార్డు సభ్యులు కరణ్ లాల్, వడ్లోజు శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## కోతుల నివారణపై తహసిల్దార్ కు వినతి



**రాజాపేట మే19(జనం సాక్షి):**
రాజాపేట మండలంలో కోతుల బెడద నుండి రైతులు ప్రజలను కాపాడాలని కోరుతూ మంగళవారం సామాజిక చైతన్య వేదిక కన్వీనర్ మార్త జగదీశ్వర్ తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు హామీ ఇచ్చారు.

## అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి : అదనపు కలెక్టర్ బి.హరిసింగ్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ అన్నారు. ఈ నెల 22న జరిగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాస్థాయి సమావేశమును పురస్కరించుకొని జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఆర్డీవోలు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్తో వెబెక్స్ కాన్ఫరెన్స్ ను మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, గృహ లక్ష్మీ పథకం, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సన్న బియ్యం పంపిణీ, వడ్డీ లేని రుణాలు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత శాఖలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని, వాటికి సంబంధించిన ఫోటోలను ఎల్ఈడి స్క్రీన్ లపై డిస్ప్లే చేయించాలని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సంబంధిత శాఖలు వారి శాఖలో జరిగిన కార్యక్రమాలను కూడా వివరించాలని అన్నారు. సంక్షేమ శాఖలకు చెందిన స్టాల్స్ కూడా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రిని స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, సర్పంచులను, పౌర సేవా సంస్థలను, స్థానిక సంస్థల ప్రతినిధులను ఆహ్వానించుటకు ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించి వారికి ఈ కార్యక్రమం యొక్క బాధ్యతలు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ అధికారులు కలిసికట్టుగా భాగస్వామ్యంతో పనిచేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శిరీష , సిపిఓ కిషన్, డిపిఓ యాదగిరి, డీఎస్ఓ మోహన్ బాబు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అగ్రికల్చర్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

○వీబిజిరామ్ జి చట్టంతో ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం
○తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు
○రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలు






**రామన్నపేట, మే 19 (జనంసాక్షి):**
గ్రామీణ పేదల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు రామన్నపేటలో స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఉత్సాహపూరితంగా జరిగాయి. ప్రారంభ సూచికంగా జిల్లా అధ్యక్షుడు ఒళ్ళు యాదగిరి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతినిధుల మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి సరిపడా నిధులు కేటాయించకుండా, పని దినాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తోందని అన్నారు. నూతనంగా తీసుకువస్తున్న వీబిజిరామ్ జి చట్టం అమలులోకి వస్తే ఉపాధి కూలీలకు ఉన్న హక్కులు మరింత క్షీణించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా కార్మికులకు లభించే పని దినాలు తగ్గిపోవడం, కాంట్రాక్టర్ల పెత్తనం పెరగడం, యంత్రాల వినియోగం అధికమవడం వల్ల గ్రామీణ నిరుద్యోగం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు కనీస భద్రత, జీవనోపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ విధానాలకు ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవడానికి గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాసభలో జిల్లాలో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగింది. ఈ మహాసభల్లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జహంగీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా, రాష్ట్ర నాయకులు ములకలపల్లి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, సిరిపంగి స్వామి, గుంటోజు శ్రీనివాసచారి, రాచకొండ రాములమ్మ, సహాయ కార్యదర్శులు సల్లూరి కుమార్, జుకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య, కుంకుట్ల చౌక్కా కుమారి, ఆహ్వాన సంఘం అధ్యక్షులు కూరెళ్ళ నర్సింహా చారి, ఈ మహాసభలకు సంఘీభావంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడి సౌహార్ధ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గొరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, వ్యకాస మండల అధ్యక్ష, కార్యదర్శులు మేడి ముకుంద, కందుల హనుమంతు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాక శివ కుమార్, ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## పెరిక కులం అధ్యక్షుడిగా ఉగ్గే రాజేష్

**రామన్నపేట, మే 19 (జనంసాక్షి):**
రామన్నపేట పట్టణ పెరిక కుల సంఘం ఎన్నికలు మంగళవారం నిర్వహించగా, కుల బంధువులందరూ కలసి ఉగ్గే రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు ప్రధాన కార్యదర్శిగా బుర్రి రవీందర్ గౌరవాధ్యక్షులుగా గరిక సత్యనారాయణ కోశాధికారిగా కానుగంటి మునిశ్వర్, కార్యవర్గ సభ్యులందరినీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిప్పని పరమేష్, కోట సుధాకర్ వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అనంతరం ఆ కార్యవర్గ మొత్తాన్ని ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నికైనట్లుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఉగ్గే రాజేష్ మాట్లాడుతూ కులానికి అన్ని విధాల నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఎవరికైనా మంచి చెడు కార్యక్రమాలు ఏవైనా నేను నా కార్యవర్గం ముందుండి నడిపిస్తామని, కుల ఐక్యతకు తోడ్పడుతామని త్వరలోనే కుల భవన నిర్మాణాన్ని నిర్మించడానికి నా వంతు కృషి చేస్తానని, ఎవరికైనా ఎలాంటి బాధలు వచ్చినా మేము ముందుండి పరిష్కరించడానికి మా వంతు సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు కొమిరిశెట్టి నరసింహులు కోశాధికారి దాచేపల్లి రాజు రాజాపేట ప్రధాన కార్యదర్శి అంకతి బిక్షపతి ఎన్నారం అధ్యక్షులు మద్ది రమేష్, అరిగ నాగరాజు, బొట్టు నరహరి, గోదాసు అంజయ్య, కోట విజయ వెంకన్న, గట్కు నవీన్, బుర్రి ఉపేందర్, బుర్రి సతీష్, ఉగ్గే మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల పేరు తొ మభ్య పెట్టవద్దు


### మొహమ్మద్ సలాం



**ఖమ్మం టౌన్ , మే 19 (జనంసాక్షి)**
తెలంగాణ కోసం ఉద్యమంలో 1200 మంది బలిదానాలతో ఏర్పడినటువంటి తెలంగాణను మన నీళు మనకే మన ఉద్యోగాలు మనకే అని ఉద్యమకారులను గత ప్రభుత్వం, మరియు ఇప్పటి ప్రభుత్వం తెలంగాణ ను వాడుకున్నట్టు ఉద్యమకారు లను వాడుకోవద్దని, హామీలు, అమలు చేయటం లో కానీ ఉద్యమకారుల గుర్తింపు లో కానీ చిత్తశుద్ధి లేదు కానీ ప్రభుత్వం కమిటీ వేయటం నాలుగు విభాగాలుగా కేటాయించటం స్పష్టత లేని ప్రభుత్వం నిర్ణయం వుందని, తెలంగాణ ఉద్యమంలో అనేక మంది పాల్గున్నారని వారికీ ఏ విభాగల్లో ఏమి ఇస్తారు అని, ఏ నిబంధనలతో ఎంపిక చేస్తారని స్పష్థత ఇవ్వాలని కేవలం ఎన్నికల వాగ్దానాలు లాగా చేయవద్దని ఇప్పటికి అమరవీరుల కుటుంబాలను , ఉద్యమకారులను తెలంగాణ ను కించపరచ వద్దని ఉద్యమకారుల మనస్సు లో వారి ఆలోచనల్లో స్వార్ధాన్నిపెంచ వద్దని ఆశలు పెంచి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా చూడవద్దని సిపిఐ నేత మొహమ్మద్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు.

## ద్విచక్ర వాహనం దొంగ అరెస్టు రిమాండ్

**వలిగొండ, మే 19( జనం సాక్షి)**



హైదరాబాద్ బొల్లారం చెందిన రాప్న మణికుమార్ 26 కూలి పనులు చేస్తాడు సులభంగా డబ్బులు సంపాదించాలని సికింద్రబాద్ బోయినపల్లి చెందిన ఇద్దరు మైనర్ బాలులతో కలిసి ద్విచక్ర వాహనాల చోరీల పాల్పడుతున్నట్లు డిఎస్పీ మధుసూదన్ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు ,ఎస్సై యుగంధర్ తో కలిసి కేసులను మంగళవారం వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ద్విచక్ర వానని నెల 10వ తేదీన అర్ధరాత్రి దొంగలించారు 11 తేదీన బాధితులు తెలియజేశారు. ఈ నేపాధ్యంలోనే మండల కేంద్రంలో తొర్రూర్ క్రాస్ రోడ్ వద్ద మంగళారం ఉదయం వాహనం తనిఖీ చేసినాక ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై రాయల్ ఎన్ఫీల్డ్ పై వెళ్తున్నారు పోలీసులు వారిని తనిఖీ చేయగా సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తూ వారి వద్ద వైరు కట్టడంలో గమనించారు డిఎస్పి తెలిపారు. ఎనిమిది వాన చోరీలలో తమ ప్రమేయం ఉన్నట్లు ఒప్పుకోవడంతో నిందితునికి నిందితుని రిమాండ్కు తరలించి 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి చెప్పారు. మరో ఇద్దరు మైనర్ భాగాలు పరాయి ఉన్నట్లు డిఎస్పి పేర్కొన్నారు కేసును శోధించిన సిబ్బందిని డిఎస్పి అభినందించారు.



## తెలంగాణ మజ్దూర్ యూనియన్ దేవరకొండ డిపో కార్యవర్గం ఎన్నిక

### డిపో నూతన అధ్యక్షుడిగా ఎంజె ఖాన్

**దేవరకొండ, మే 19(జనంసాక్షి)**
దేవరకొండ ఆర్టీసీ డిపో లో తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో నూతన కమిటీనీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎం జే ఖాన్, కార్యదర్శిగా జి.రాజేందర్, కోశాధికారిగా ఎన్ . హరిలాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం వహీదుద్దీన్, పీజే రావు, ఆర్ ఎస్ రావు, మరియు నల్గొండ రీజియన్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా నాయకులు కే ఆర్ రెడ్డి, కే దీప్ లాల్ పాల్గొన్నారు. అనంతరం వారు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యమానికి ఊపిరై, అగ్గికి ఆవుతై ప్రాణ త్యాగం చేసిన శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయార్థం ప్రతి ఉద్యోగి 300 రూపాయలు ఈ నెల జీతం నుండి ఇవ్వడానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఇట్టి పిలుపును అనుసరించి ఆప్షన్స్ ఫారంపై సంతకాలు చేసి ఇవ్వాలని ఉద్యోగులను సూచించారు. డిపో ఉద్యోగుల సంక్షేమం కోసం నూతన కమిటీ అంకితభావంతో పనిచేస్తుందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు నూతన డిపో అధ్యక్షులు ఎం జే ఖాన్ పేర్కొన్నారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

సాయి, రామకృష్ణ, తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్ ,నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, గుండు శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల కూలీలకు కౌన్సిలింగ్



**నేరేడుచర్ల (జనంసాక్షి):**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి హుజూర్నగర్ సిఐ చరమంద,రాజు సూచనల మేరకు మంగళవారం నేరేడుచర్ల ఎస్ఐ సైదిరెడ్డి అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి. నేరేడుచర్ల మండలం పరిధిలో గల రైస్ మిల్స్ ఇతర చోట్ల పని చేస్తున్న ఇతర రాష్ట్రాలకు సంబందించిన వారిని పిలిపించి, కౌన్సిలింగ్ ఇచ్చి వారు ఎటువంటి నేరాలల్లో పాల్గొనకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పి వారిని తహశీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయటం జరిగింది, అలాగే వారి యొక్క ఆదార్ కార్డ్ లను, ఫింగర్ ప్రింట్స్ కూడా తీసుకోవటం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## పాస్టర్ అభినయ్ పై దాడి చేసిన దుండగుల పై చర్యలు తీసుకోవాలి : పాస్టర్ కాశీప్రభు



**పి.ఏ.పల్లి,మే 19(జనంసాక్షి )**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోనీ చింతపల్లి మండలంలో పాస్టర్ అభినయ్ పై గుర్తు తెలియని దుండుగలు దాడి చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండల పాస్టర్స్ & క్రైస్తవుల అధ్యక్షులు పాస్టర్ కాశీప్రభు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం ప్రజాస్వామ్య దేశం అని,భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినది అని అన్నారు. క్రైస్తవుల పై దాడులు జరగకుండా ఆయన ఇరు రాష్టాల ప్రభుత్వాలను కోరారు.

# ఖమ్మం రూరల్ మండల బీజేపీ కమిటీ నియామకాలు

**ఖమ్మం రూరల్,మే 19 (జనంసాక్షి):**
ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు గ్రామానికి చెందిన సోమనపల్లి శ్రీనివాస్‌ను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అదేవిదంగా తనగంపాడు ఎం.వి.పాలెం గ్రామాలకు చెందిన దేవరశెట్టి రాధిక, వేమన వేణులను మండల కార్యదర్శులుగా నియమించగా, గూడూరుపాడు గ్రామానికి చెందిన బండి శివరామకృష్ణను ఆఫీస్ సెక్రటరీగా, తల్లంపాడు వాస్తవ్యులు నల్లమాస నాగలక్ష్మిని మండల ట్రెజరర్‌గా నియమించారు. మండల కమిటీలో తమకు స్థానం కల్పించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షుడు నకిరికంటి వీరభద్రం, మండల అధ్యక్షుడు జాటోత్ మధుతో పాటు పార్టీ ముఖ్య నాయకులకు నూతనంగా నియమితులైన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి బీజేపీ పార్టీని మండలంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమపై నమ్మకం ఉంచిన జిల్లా, మండల పార్టీ నాయకత్వానికి పూర్తి సమయం కేటాయించి పార్టీ బలోపేతానికి పనిచేస్తామని తెలిపారు.



## ఆదర్శ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

**మధిర, మే 19 (జనంసాక్షి):**
కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభ స్థానిక బోడెపుడి భవన్ నందు పడకంటి మురళి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ కమ్యూనిస్టు అని విలువలతో కూడిన జీవితాన్ని జీవించి నేటి తరం యువతకు రాజకీయ నాయకులకు ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర ఓట్ల శంకర్రావు తేలప్రోలు రాధాకృష్ణ పంతంగి నాగయ్య పెంటి వెంకట్రావు బాజినేని వెంకటబాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య కొంగర రంగయ్య తొర్లికొండ రామకిషోర్ మరియు ఇతర నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**పెనుబల్లి మే 19 (జనంసాక్షి)**



పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర్ లో మంగళవారం అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 42 రెండో వర్ధంతి ఘనంగా జరిగింది. సిపిఎం సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వర అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విట్టల్ రావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం సుందరయ్య తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో, మండల సిపిఎం కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు సండే సత్యం, మిట్టపల్లి నాగమణి, నల్లమల ప్రతాప్ గుడిమెట్ల బాబు, సిఐటియు నాయకులు మిద్దె స్వామి, మేకల బాజీ పాల్గొన్నారు.

# ఘనంగా సుందరయ్య 41 వ వర్ధంతి వేడుకలు

**కల్లూరు మే 19(జనంసాక్షి)**







కల్లూరు మండలంలోని యజ్ఞ నారాయణపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలు వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరించి సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణార్జునరావ్ ప్రసంగించారు. పుచ్చలపల్లి సుందరయ్య తన చిన్నతనం నుండి పేదల పక్షాన, రైతుల పక్షాన ,కార్మికుల పక్షాన నిలబడి పోరాడినటువంటి వ్యక్తి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు . పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆ స్థానంలో విబిజి రాంజీ బిల్లు తీసుకొచ్చిందని దీనితో కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు., రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని, రెండు వందల రోజులు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా కూలి 600 రూపాయలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కల్లూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు , ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధి పని చేసే కూలీలకు అదేవిధంగా కల్లూరు బస్ స్టేషన్ లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లెబోయిన రామనాథం, మనమంటి వెంకటి ,సామినేని హనుమయ్య, తన్నీరు కృష్ణవేణి, మండేపూడి చిన్న నాసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు లేవు: వెంకటరత్నం

**అన్నపురెడ్డిపల్లి మే 19 (జనంసాక్షి)**



ఉపాధి చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం దశలవారీగా అంతం చేయాలని చూస్తుందని అన్నపురెడ్డిపల్లి సిపిఐ(ఎం) మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం అన్నారు. మంగళవారం మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ పని చేస్తున్న ప్రదేశాలకు వెళ్ళి కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించారు. రాజపురం గ్రామంలో ఉపాధి హామీ పని దగ్గరకు వెళ్ళిన ఆయన కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా కూలీల కోసం కనీసం టెంట్ ఏర్పాటు చేయడం లేదని మే నెల కావడంతో ఎండలు మండిపోతున్న కనీసం చల్లటి నీళ్ళు లేవని అదేవిధంగా మెడికల్ కిట్టు ఒక్కటి కూడా పని ప్రదేశంలో కనపడటం లేదని అన్నారు. దానికి భాగంగా ఉదయం,మధ్యాహ్నం ఫోటోలు పెట్టి కూలీలను పని చేయనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. మండలంలో ప్రతి పని ప్రదేశంలో టెంట్,మంచి నీళ్ళు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచి కూలీలకు రక్షణ కల్పించాలని కూలీలకు ఎటువంటి ప్రమాదం జరిగిన సంబధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అప్పయ్య,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్‌ను సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

**కల్లూరు మే 19(జనంసాక్షి)**



కల్లూరు నూతనమున్సిపాలిటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజశేఖర్ ని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవల అందజేత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని మున్సిపాలిటీ కౌన్సిలర్లు తెలిపారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ, కౌన్సిలర్ సభ్యులు , ప్రజాప్రతినిధుల సహకారంతో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపాలిటీ కౌన్సిలర్ లు ఉబ్బన రాంబాబు, పెద్ద బోయిన లక్ష్మి నరసింహారావు, కళ్యాణపు నవ్య చౌదరి, దాసరి సుధారాణి, కిష్టంశెట్టి లక్ష్మి, లక్కినేని రఘు, సయ్యద్ రేష్మ, గుండ్ల పుల్లారావు, దార్ల లక్ష్మి, బి మారోని, ఎండి ఇస్మాయిల్, కనపర్తి శ్యామల, కార్యాలయం మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు పలువురుకౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు.



## తాండ్ర లలితాదేవి కి నివాళులు అర్పించిన నర్సాపురం గ్రామస్తులు

**ములకలపల్లి మే 20 జనంసాక్షి :**
తాండ్ర నారాయణ రావు ట్రస్ట్ వ్యవస్థాపకులు తాండ్ర వెంకటేశ్వరరావు మాతృమూర్తి, స్వర్గీయ తాండ్ర నారాయణ రావు సతీమణి తాండ్ర లలితాదేవి ఇటీవల మరణించిన విషయం విధితమే. తాండ్ర వెంకటేశ్వరరావును పరామర్శించడానికి సోమవారం మండలం లోని నర్సాపురం గ్రామస్తులు అయన స్వగృహం పొగళ్లపల్లి కి చేరుకొని సంతాపం వ్యక్తం చేసినారు. గ్రామ పెద్దలు మరీదు నాగేశ్వరరావు, బజ్జూరి చెన్నారావు, బజ్జూరి వెంకటేశ్వరరావు, లగడపాటి భాస్కరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, పామర్తి చెన్నారావు లు పాల్గొని నివాళులు అర్పించారు. వీరితోపాటు ట్రస్ట్ సభ్యులు తాండ్ర లక్ష్మణరావు, నడిపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనానికి ప్రాధాన్యం అంటున్న సర్పంచ్ ఆదిలక్ష్మి

**ములకలపల్లి మే 20 జనంసాక్షి :**



మూకమామిడి గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం "అధికర్త యోగి అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిసేవా కేంద్రం ప్రారంభోత్సవం, గ్రామ స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పెంచడం మన అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క ఐనా నాటి సంరక్షించాలని కోరినారు. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్ తరాలకు మంచి జీవనం అందించగలం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కేసుపాక శ్రీనివాసరావు, అంగన్వాడి మడకం రాధ, గ్రామ పెద్దలు ముత్యం బిక్షం, గడ్డం వెంకటేష్, సున్నం శ్రీను, బత్తుల సంజీవరావు, కోండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపు

**కల్లూరు మే 19(జనంసాక్షి)**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఎకరం ఆరు కుంటల ప్రభుత్వ భూమిని అధికారికంగా రెవెన్యూ అధికారులు కేటాయించారు. చంద్రుపట్ల, ఖాన్ ఖాన్ పేట రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వినియోగించేందుకు సంబంధిత అధికారులు సర్వే పంచనామా ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం సంబంధిత భూ పత్రాలను తాసిల్దార్ కార్యాలయానికి చెందిన ఆర్ ఐ హరి ప్రసాద్ కల్లూరు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ కి కి అధికారికంగా అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టడంతో పాటు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఈ స్థల కేటాయింపు దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.





# నేడు ఫార్మసీ షాపులు ప్రజలకు అందుబాటులో ఉంటాయి

**సూర్యాపేట(జనంసాక్షి):**
నేడు ఫార్మసీ షాపులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలంగాణ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తన్నీరు రోజశ్రీ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కూర్మ శంకర్ ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ఫార్మసిస్టుల ఆధ్వర్యంలో నడుస్తున్న 20 మెడికల్ షాపులు ప్రజా సేవను ప్రధానంగా భావిస్తూ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు ఎప్పటికప్పుడు మందులు అందుబాటులో ఉండేలా చూస్తున్నట్లు తెలిపారు.నేడు మెడికల్ షాపుల బంద్‌కు పిలుపునిచ్చిన కెమిస్ట్ లు, డ్రగ్గిస్టుల సంఘానికి తమ ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు.అర్హత కలిగిన ఫార్మసిస్టులు లేకుండా నడుస్తున్న కొన్ని షాపుల కారణంగా ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.సూర్యాపేటలో ఉన్న మెడికల్ షాపులలో కొద్ది మంది మాత్రమే ఫార్మసీ కోర్సును పూర్తి చేసి స్వయంగా షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఫార్మసిస్టులే ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ షాపుల నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు.ఈ రోజు ప్రజలకు ఇబ్బందులు లేకుండా తమమెడికల్ షాపులు తెరిచే ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దల సైదులు, పట్టణ అధ్యక్షులు సుంకరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో సుందరయ్య మార్గాన్ని అనుసరించాలి

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నేత మల్లెంపాటి వీరభద్రరావు

## సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తాం..

## సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**వైరా జనంసాక్షి**
మే 19 న నేటి రాజకియాల్లో సుందరయ్య మార్గాన్ని అనుసరించాలని, సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నేత మల్లెంపాటి వీరభద్రరావు, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభను స్థానిక బోడేపూడి భవనంలో వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న పాలకులపై పోరాటాలే ప్రత్యామ్నాయ మార్గమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, పట్టణ నాయకులు హరి వెంకటేశ్వరావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, రాచబంటి బత్తిరన్న, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, మల్లెంపాటి రామారావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, కంసాని మల్లికాంబ, ఒర్సు సీతారాములు, శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, మందడపు రామారావు, మాడపాటి సుజాత, నర్వనేని ఆదిలక్ష్మి, నారికొండ అమరేందర్, అమరనేని కృష్ణ, మాడపాటి రామారావు, దేవుళ్ళ కృష్ణ, సామినేని నర్సింహారావు, ముగ్గు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# గంగుల సంజీవ రెడ్డి భౌతికాయానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

**మోటకొండూరు, మే 19 (జనంసాక్షి):**
మండలం లోని తెర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గంగుల సంజీవ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలు కృషి చేసిన సంజీవ రెడ్డి మృతి చెందిన వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే వెంటనే తెర్యాల గ్రామానికి చేరుకొని వారి మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంజీవ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ



**హాలియా జనం సాక్షి మే 19**
నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు చీద ళ్ళ లింగయ్య మనవడు పుట్టినరోజు సందర్భంగా హాలియాలో మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో మజ్జిగ పంపిణీ చేయడం పాదాచార్లకు ఉపశమనం కలిగించింది. ఈ కార్యక్రమంలో వీరమళ్ళ కృష్ణయ్య. యాద ఈదయ్య. వెంపటి శ్రీనివాసు కట్ట మనోహర్ మహేష్ శ్రీనివాసు చీదళ్ళ శ్రీకాంత్. హాలియా క్లబ్బు అధ్యక్షుడు పొట్టు మొత్తం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హాలియాలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యత్వ నమోదు ప్రారంభం

**హాలియా, మే 19 జనంసాక్షి:**
టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హాలియాలో మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇంటి స్థలాలు, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు వంటి సంక్షేమ సౌకర్యాల కల్పనకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక కేంద్రాలైన నాగార్జునసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట ప్రాంతాలకు నూతన అక్రిడేషన్లు మంజూరు చేసే విషయంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నల్లగొండ జిల్లా శాఖ చేసిన విజ్ఞప్తికి సానుకూల స్పందన లభించిందన్నారు. ఈ రెండు కేంద్రాలకు కొత్త అక్రిడేషన్లు మంజూరయ్యేలా అవసరమైన జీవో తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి స్థానిక పాత్రికేయులకు, జిల్లా శాఖకు హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.కార్యక్రమంలో జర్నలిస్టులు నాతి శ్రీనివాస్, ఎండీ కరీం, నామా లింగయ్య, ఎండీ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు కనీస వేతనం ఇవ్వాలి

## ప్రమాద బీమా, ఉచిత విద్య, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నాగేంద్ర బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న బస్సు డ్రైవర్లు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న నిరుద్యోగులు ఉపాధి లేక తక్కువ జీతాలతో డ్రైవర్లుగా పనిచేస్తున్నారని, పెరిగిన నిత్యావసర ధరలతో జీవనం మరింత భారంగా మారిందన్నారు. కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్డు రవాణా చట్టాల వల్ల ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో డ్రైవర్లపై కఠిన చర్యలు పడే అవకాశాలు ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లో కార్మికులకు రక్షణ కల్పించే విధంగా ప్రత్యేక విధానాలు తీసుకురావాలని కోరారు. ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించారు.డ్రైవర్లకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాలని, సంవత్సరానికి రెండు జతల బట్టలు, చెప్పులు అందించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. డ్రైవర్ల పిల్లలకు వారు పనిచేస్తున్న పాఠశాలల్లో ఉచిత విద్య అందించేలా యాజమాన్యాలు ముందుకు రావాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సాయి కుమార్, సుందరయ్య, యూనియన్ అధ్యక్షుడు నాగేంద్ర బాబు, ప్రసాద్, మామిడి సైదులు, ఖాదర్, మచ్చ సైదులు, సతీశ్, గోపాల్ దాస్, వీరయ్య, చంద్ర మోహన్, అయోధ్య, కార్తీక్, గోపి, మోహన్, శ్రీనివాస్, వీరేశం, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్సి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ

## ఎంపీడీఓ చంద్రమౌళి

**పి.ఏ.పల్లి,మే 19(జనంసాక్షి )**
ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు బుధవారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఇంటర్వ్యూ కు సకాలంలో హాజరు కావాలని ఆయన తెలిపారు. ఇంటర్వ్యూ కు హాజరయే లబ్ధిదారులు కులం, ఆదాయం,ఆధార్ కార్డు,బ్యాంకు పాసుబుక్ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో హాజరు కావాలని తెలిపారు.ఇంటర్వ్యూ కు ఎస్సీ కార్పొరేషన్, బ్యాంకు అధికారులు హాజరు అవుతున్నారని తెలిపారు.కావున లబ్ధిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఈ నెల 22 నుండి ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సమావేశాలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సమావేశాలు ఈ నెల 22 నుండి 24 వరకు చండీఘర్ లోని కిసాన్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న మంగళవారం తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడేందుకు కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశాలకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.16 రాష్ట్రాల నుండి పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.



జనంసాక్షి



## పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం

**సూర్యాపేట (జనంసాక్షి):**
ప్రముఖ కమ్యూనిస్టు నేత, తెలంగాణ సాయుధ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని సీపీఎం వాణిజ్య భవన్ శాఖ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు.మంగళవారం వాణిజ్య భవన్ సెంటర్ లో సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుచ్చలపల్లి సుం దరయ్య భూసామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ తన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, సిపిఐ జిల్లా నాయకులు శ్యామల అశోక్, బూర వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు అబ్బగాని బిక్షం, చిత్రం భద్రమ్మ, బోళ్ల సోమిరెడ్డి, జర్నలిస్ట్ వజ్జె వీరయ్య, నాయకులు గోగుల సురేష్, ఇరుగు వెంకటయ్య, కప్పల సత్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో సుందరయ్య పోరాటపటిమ ఎనలేనిది

### 41వ వర్ధంతి సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా

**బూర్గంపహాడ్ మే 19 (జనంసాక్షి)**
ప్రజా సమస్యల పరిష్కారంలో సుందరయ్య పోరాటపటిమ ఎనలేనిదని ప్రజల సమస్యల పరిష్కారానికి ఆనాడు పుచ్చలపల్లి సుందరయ్య వీరోచిత పోరాటం చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభ సారపాకలోని సుందరయ్యనగర్లో పాపినేని సరోజిని అధ్యక్షతన జరిగింది. తొలుత మండల కార్యదర్శి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా హాజరైన మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమి, భుక్తి, పేదప్రజల విముక్తి కోసం ఆ రోజుల్లో పుచ్చలపల్లి పోరాట త్యాగం చేశారని...పేదప్రజల పక్షాన పోరాడి కూలీరేట్లు పెంచారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పేదలకు ఇంది రమ్మ ఇళ్లు ఇవ్వకపోతే జూన్ 2న పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని దీనికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌవులూరి నాగమణి, కమటం మరియమ్మ, మీనా, రాము, రమేష్, ఏడుకొండలు, ప్రకాష్, దమయంతి, ఎస్కో.సహీద, మడకం లత, వెంకమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ కు ఆర్థిక భరోసా...



**కనగల్లు, మే 19 (జనంసాక్షి)**
పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోస నిస్తుందని డిప్యూటీ తహసిల్దార్ ఎన్ పార్వతమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకములో భాగంగా మండలంలో 44 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల మంజూరి ఇవ్వగ ఇట్టి చెక్కులనుమంగళవారం లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాలలో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసి ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఆ కుటుంబానికి ఎంతో అంత ఆర్థిక సహాయం చేయడానికె ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. చెక్కుల పంపి ణీ కార్యక్రమంలో ఆర్టిఏ సభ్యులు కే రాజిరెడ్డి, ఏ ఆర్ ఐ మర్రి యాదగిరి, జిపిఓ కుమార్, జూనియర్ అసిస్టెంట్ లతీఫ్, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, చిలుక రాజు వెంకటేశం, కొండ అంజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.



## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం..

**కనగల్లు, మే 19 (జనంసాక్షి)**
కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ని కామ్రేడ్ వేముల నాగయ్య స్మారక భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 44 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నిత్యం పేద ప్రజల జీవన పరిస్థితులపైనే ఆలోచన చేసేవారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు ఎండి సుల్తానా, వేముల సాయమ్మ, కొండా వెంకటేశం, ఎండి రఫీ, సత్తయ్య, రాములమ్మ, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ క్లస్టర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం

❑నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

❑సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర



**చింతకాని , మే 19(జనంసాక్షి)**
చింతకాని మండల పరిదిలోని నాగుల వంచ క్లస్టర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. కొను గోలు సమయంలో తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని, బిల్లుపై డీలర్ మరియు రైతు సంతకాలు ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఆ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని, అవసరమైనప్పుడు అది ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక పరిస్థితులకు అనుకూలంగా ఉండే, మంచి దిగుబడి ఇచ్చే మరియు మార్కెట్లో విశ్వసనీయత కలిగిన కంపెనీల విత్తనా లను మాత్రమే ఎంపిక చేసుకోవాలని రైతు లకు సూచించారు. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో తిరుగుతూ బిల్లులు ఇవ్వకుండా విత్తనాలు విక్రయించే వారిని గుర్తించిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.గడ్డి మందును తట్టుకునే రకాలంటూ బీటీ-ఎఎఎ విత్తనాలను విక్రయించే వారిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇవి భారత ప్రభుత్వం అనుమతి లేని విత్తనాలని, వాటి తయారీ, విక్రయం మాత్రమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వివరించారు. అలాగే ఎవరైనా ముందస్తుగా డబ్బులు తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస, నాగులవంచ క్లస్టర్ ఏఈఓ కళ్యాణి మరియు రైతులు పాల్గొన్నారు.

## స్నేహం కోసం!

- మరణించిన స్నేహితుని కుమార్తె వివాహానికి బాసట
- రూ.5.60 లక్షల వితరణ అందజేసిన తోటి స్నేహితులు
- చేయి చేయి కలిపి స్నేహబంధం చాటిన వేళ



**ఖమ్మం టౌన్, మే 19 (జనంసాక్షి)**
స్వార్థం, సంకుచితత్వం రాజ్యమేలు తున్న ఈ రోజుల్లో ఆ స్నేహితులు స్నేహ బంధాన్ని చాటుకున్నారు. భౌతికంగా ఈ లోకంలో లేని తన స్నేహితుని కుమార్తె వివాహానికి బాసటగా నిలిచారు. పన్నెండేళ్ళ కిందట కిందట మరణించిన తన స్నేహితుడు మెచ్చేలా మిత్ర ధర్మాన్ని ఈ లోకానికి చాటి చెప్పారు. "స్నేహమంటే ఇదేరా" అంటూ చేయి చేయి కలిపి చనిపోయిన స్నేహితుని కుటుంబ వివాహంలో వాళ్ళంతా పెళ్లి పెద్దలయ్యారు. ఖమ్మం నగరానికి చెందిన ఎండి మహబూబ్ అలీ మున్సిపాలిటీ కార్యాలయంలో ఉద్యోగిగా పని చేసేవాడు. 2013లో ఆయన అకస్మాత్తుగా గుండె పోటుకు గురై మృత్యువాత పడ్డాడు. ఆ సమయంలో పెద్దదిక్కు కోల్పోయిన ఆ కుటుంబం ఎన్నో రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంది. ఇప్పుడు మహబూబ్ అలీ కుమార్తెకు పెళ్లి నిశ్చయమైంది. ఇదే సమయంలో ఖమ్మం జమ్మిబండ ప్రాంతంలోని జ్యోతి బా లమందిర్ 1986-87తెలుగు మీడియం బ్యాచ్ అతని పదవ తరగతి మిత్రులు తమ స్నేహ బంధాన్ని చాటుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. వివిధ రంగాల్లో ఉన్నతంగా స్థిరపడిన ఆ స్నేహితులు చేయి చేయి కలిపి అనూహ్యంగా లక్షల సొత్తును సేకరించారు. పదో తరగతిలో కలిసి చదువుకున్న తన స్నేహితుని జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ తలా కొంత సాయంగా వేసుకొని రూ.5.60 లక్షల మొత్తాన్ని కూడబెట్టారు. మంగళవారం ఖమ్మం లో జరిగిన తమ స్నేహితుడి కుమార్తె వివాహంలో రూ.5.60 లక్షల మొత్తాన్ని అందజేసి వారంతా మిత్ర ధర్మాన్ని చాటి చెప్పారు. మహబూబ్ అలీ స్నేహితులైన ఎన్ ఆర్ ఐ లు డాక్టర్ సుధాకర్,నాగుబండి ముత్యాలరావు, చింతలపూడి శ్రీకాంత్,ఎం .మాధవి ,శివాజీ,స్థానికంగా ఉంటున్న డాక్టర్ రామరాజు,ఆర్.సత్యనారాయణ ,పవన్ తదితరులు ఈ వితరణ సేకరణను ముందుండి నడిపించడం హర్షణీయం. నిజంగా ఇదే కదా స్నేహం అంటే.! స్నేహానికి అర్థం మారుతున్న ఈ కాలంలో ఎప్పుడో చనిపోయిన పదో తరగతి స్నేహితుడిని గుర్తు పెట్టుకుని ఆయన కుమార్తె పెళ్లికి తోటి స్నేహితులంతా సహకరించడం అద్భుతమే.

## టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి కి అగ్రస్థానం



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఇటీవల విడుదలైన టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో సి హెచ్ సాయి దీక్షిత్ 117 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 21 వ ర్యాంక్, కె రిషిత 111 మార్కులతో 27వ ర్యాంక్ , బి హరిచందన 110 మార్కులతో 32 వ ర్యాంక్, హర్షవర్ధన్ 112 మార్కులతో 38 వ ర్యాంక్, దేవి వెంకట సాయి 110 మార్కులతో 46 వ ర్యాంక్, 100 ర్యాంక్ ల లోపు 10 మంది విద్యార్థులు, 1000 ర్యాంక్ ల లోపు 16 మంది సాధించి త్రివేణి ని మరొక్కసారి అగ్రపధాన నిలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించడం త్రివేణి విద్యార్థులకు అలవాటని, అది సాధారణంగా జరిగే విషయమేనని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని అన్నారు. విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికా బోధనతో పాటు,ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలన ఈ ర్యాంకులు సాధించడం జరిగిందని,దీని పట్ల త్రివేణి యాజమాన్యానికి ,ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశంలో విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలి: నున్నా నాగేశ్వరరావు

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే సుందరయ్యకు ఘన నివాళి!

**ఖమ్మం, మే 19 (జనంసాక్షి)**

స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, పేదల పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి జరిగింది. మొదట సుందరయ్య విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా విప్లవజోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ట్రంప్ కు మోడీ దాసోహమైనట్లు అనిపిస్తుందని అన్నారు. యుద్ధాల పేరుతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినప్పుడు ఇంధన ధరలను పెంచుతున్న ప్రభుత్వం, తగ్గినప్పుడు మాత్రం ధరలను తగ్గించడం లేదని, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావంతో రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. మోడీ 5 రాష్ట్రల ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో ధరలు పెంచని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల అయిపోయిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ధరలు పెంచటం చౌచనియమన్నారు, దేశంలోని ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని మోదీ ప్రజలకు పిలుపు నివటం సిగ్గుచేటు అన్నారు.దేశం లోని కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ అనేక దేశ పర్యటనలు మోడీ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ, సామరస్య జీవనాన్ని కాపాడటమే సుందరయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. పార్టీ విధానం పట్ల వినయ



విధేయతలు, నిరాడంబర జీవితం, ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండటం వలన సుందరయ్య అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడయ్యాడని అన్నారు. ప్రజల మనిషిగా, ప్రజల కోసం చివరి వరకూ జీవించి ప్రజా పోరాటాలకు ప్రాధాన్యతనివ్వడంతోపాటు, సామాజిక పోరాటాలకు, సేవా కార్యక్రమాలకు కూడ అంతే ప్రాధాన్యతను సుందరయ్య ఇచ్చాడని అన్నారు. శ్రమను గౌరవించే సమాజం ఏర్పాటుకు అవిరళ కృషి చేసారని, స్త్రీలను కించపర్చడం, కులాధిక్యత భావాలను ఉపయోగించుకొని దళితులను, బలహీనవర్గాలను పీడిరచే చర్యలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పార్టీని, కార్యకర్తలను కాపాడుకోవటంలో వివిధ ఎన్నికల సందర్భంగా వచ్చిన ప్రతికూల ఫలితాలలో సైతం కార్యకర్తలను నిలబెట్టడంలో సుందరయ్య కీలకపాత్ర పోషించారన్నారు. మార్క్సిజం పట్ల ఎంచుకున్న లక్ష్యం పట్ల సుందరయ్య స్పష్టతతో వుండి ఉద్యమాన్ని నిర్మాణం చేశారన్నారు. పార్టీని, ప్రజా సంస్థలను, సంఘాలను పోరాట కార్యక్రమాలతో పాటు, ప్రజా సంక్షేమం, సేవా కార్యక్రమాలు చేయాలని, సుందరయ్య చూపిన బాటలో పయనం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తూ దళితులపైన, మైనార్టీలపైన దాడులు చేస్తున్నదని అన్నారు. దేశానికి మతతత్వ రాజకీయాలు చేటు అని ఆరోజే చెప్పారని, నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని, చివరకు ఉగ్రవాద దాడులను కూడా మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నాయని, రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించటమే సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.



## ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన

**ఖమ్మం కార్పోరేషన్ మే 19 ( జనంసాక్షి)**

జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు.



## నిరాడంబర జీవితానికి నిలువుటద్దం సుందరయ్య

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు**

**నేరేడుచర్ల (జనంసాక్షి):**

నిరాడంబర జీవితానికి నిలువుటద్దం సుందరయ్య అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని అరబండి భవన్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య అనగానే గుర్తుకు వచ్చేది వర్గ పోరాటమే. ఆయన ప్రజా జీవితం కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణంతో ప్రారంభమై, అణగారిన వర్గాల హక్కుల సాధనకే అంకితమైందన్నారు.కమ్యూనిస్టు పార్టీకి, బూర్జువా పార్టీలకు మధ్య స్పష్టమైన విభజన రేఖ గీసి ఎర్రజెండా విశిష్టతను కాపాడిన మహానేత సుందరయ్య అని,సంస్కరణవాద, పార్లమెంటరీ ధోరణులపై ఆయన చేసిన సిద్ధాంతపరమైన తిరుగుబాటే నేటి సిపిఎం పార్టీ నిర్మాణానికి పునాది అయిందన్నారు. విప్లవ పార్టీ నిర్మాణ లక్ష్యంతో ఆనాటి నేతలు వేసిన అడుగులు, చేసిన త్యాగాలు నేటికీ గుర్తుకొచ్చే చారిత్రక ఘట్టాలుగా నిలిచాయని, దోపిడీ లేని రాజ్యం సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే సుందరయ్యకు ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, నీలా రామ్మూర్తి, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, ఎస్కే ఆఫీజ్, అనగంటి మీనయ్య, సట్టు శ్రీను, తాడోజు శ్రీను, గుర్రం ఏసు,సట్టు. వెంకన్న, జొన్నలగడ్డ వెంకన్న, కోదాటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో రెండవ విడత దోస్త్ అడ్మిషన్లు

**మధిర, మే 19 (జనంసాక్షి):**



మధిరలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ అడ్మిషన్ల రెండవ దశ కొనసాగుతోందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్లకు ఈ నెల 25 చివరి తేదీ కావడంతో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వెబ్ ఆప్షన్లకు ఈ నెల 26 వరకు అవకాశం ఉందని, మొదటి దశలో నమోదు చేసుకోలేని విద్యార్థులు రెండవ దశలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీహెచ్‌డీ, సెట్, నెట్ అర్హతలు కలిగిన అధ్యాపక బృందం పనిచేస్తోందని తెలిపారు. విశాలమైన ప్రాంగణం, పచ్చని చెట్ల నడుమ ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం ఉందన్నారు. కళాశాలలో గ్రంథాలయం, వర్చువల్ డిజిటల్ క్లాస్‌రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.అన్ని ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఉన్న మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఇతర వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ – 9440257256, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. అరుణ 9441786508, దోస్త్ సమన్వయకర్త డా. ఎస్. ఇందిర 9553359879, డా. పి. సుజాత 9177734879లను సంప్రదించాలని తెలిపారు.

## నేడు జరిగే కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయండి



మధిర, మే 19 (జనంసాక్షి) :

మధిర మండలంలోని మల్లారం రొంపి మల్ల ఖమ్మంపాడు దెందుకూరు ఇతర గ్రామాలలో వ్యవసాయ పనులను పరిశీలించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మికుల చే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నర్సయ్య తెలిపారు.వ్యవసాయ కూలీలకు 200 పని రోజులు ఒక రోజుకు 600 రూపాయలకు వేతనం పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పని ప్రదేశంలో వసతులు కల్పించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ఉపాధి హామీ పని పరిశీలన కార్యక్రమంలో సంఘం డివిజన్ నాయకులు ఓట్ల శంకర్రావు షేక్ ఉదండు సాహెబ్ అంగడాల అమరయ్య బాజినేని వెంకట నరసయ్య అల్లూరి నాగేశ్వరరావు కాలసాని కృష్ణ గుండ్లపల్లి రమణ తేజావత్ వజ్రమ్మ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, మే 19 (జనంసాక్షి)**

మండలంలోని గోల్నేపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల నర్సింహా ఇటీవల రోడ్డు ప్రమాదం జరగగా వారికి సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వెల్దండ కృష్ణ రెడ్డి 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్స్ గండికోట సంధ్య నర్సింహా ,గంగాపురం వెంకటేష్, అవుశెట్టి పాండు, పొలగోని నర్సింహా,బిట్ల ఉపేందర్ రెడ్డి, మంత్రి శివ తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బకు వ్యక్తి మృతి

**బూర్గంపహాడ్ మే 19 (జనంసాక్షి)**

వడదెబ్బ తగలడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం జరిగింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని పినపాక పట్టీనగర్ గ్రామానికి చెందిన భూక్యా వెంగళరావు(50) ఇంటి వద్ద సోమవారం మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉన్నప్పటికీ నిర్మాణ పనులు చేస్తూ అలసిపోయాడు. ఎప్పటిమాదిరిగానే భోజనం చేశాక ఇంట్లో నిద్రించాడు. అయితే ఉదయం నిద్రలేకపోవడంతో వడదెబ్బ కారణంగా మృతిచెందినట్లు కుటుంబసభ్యులు భావించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

